# నమస్తే తెలంగాణ

DISTRICT SUPPLEMENT

# జనగామ

మంగళవారం 17 అక్టోబర్ 2023
TUESDAY, OCTOBER 17, 2023

JANAGAON

పేజీలు : 12
PAGES


- చేర్యాలను రెవెన్యూ డివిజన్ చేస్తా.. ప్రభుత్వం ఏర్పడ్డ నెలలోనే జీవో ఇస్తా
- జిల్లాకు నర్సింగ్, పారా మెడికల్ కాలేజీలు వస్తయ్
- జనగామపై మరిన్ని వరాలు కురిపించిన సీఎం కేసీఆర్
- పల్లా అడిగిన వెంటనే పచ్చజెండా.. పెద్ద నీరడే మీ దగ్గర ఉన్నడు
- జనగామను బాగుచేసే బాధ్యత నాదే.. చేర్యాలలో ఎన్నికల ముగింపు సభకు వస్తా
- మీ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డిని లక్ష ఓట్ల మెజార్టీతో గెలిపించండి
- నాడు బచ్చన్నపేట కరువును చూసి ఏడ్చిన.. ఇప్పుడు పచ్చదనం చూసి సంతోషపడుతున్నా
- జనగామ ప్రజా ఆశీర్వాద సభలో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు

IV




'హైదరాబాద్‌కు సమీప ప్రాంతం కాబట్టి జనగామ వంద శాతం అభివృద్ధి చెంది తీరుతది.. భవిష్యత్‌లో ఐటీ కారిడార్.. పరిశ్రమలతో చాలా అద్భు తంగ మారుతది.. చేర్యాలను రెవెన్యూ డివిజన్ చేయాలన్నది ఆ ప్రాంత ప్రజల కోరిక.. అదేం పెద్ద విషయం కాదు.. రాజేశ్వర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకొని రండి.. ప్రభుత్వం ఏర్పడిన నెల రోజుల్లోనే చేర్యాల రెవెన్యూ డివిజన్ జీవో విడుదల చేస్తా.. జనగామకు నర్సింగ్, పారామెడికల్ కాలేజీలు కూడా వస్తయ్ ' అని సీఎం కేసీఆర్ స్పష్టం చేశారు. జనగామ నియోజకవర్గ కేంద్రంలో సోమ వారం కనీవినీ ఎరుగని రీతిలో నిర్వహించిన బీఆర్ఎస్ 'ప్రజా ఆశీర్వాద సభ'లో ఈ ప్రాంతానికి మరిన్ని వరాలు కురిపించారు. బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి కోరిన అన్నింటికీ వెంటనే ఓకే చెప్పారు. 'ఎమ్మెల్యే కాకముందే నియోజకవర్గ సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారానికి తపన పడే ఇట్లాంటి మంచి నాయకుడు ఉండాలె' అంటూ పల్లాపై ప్రశంసల జల్లు కురిపించారు. 'పొన్నాల దీవెన.. ముత్తిరెడ్డి ఆశీర్వాదంతో లక్ష మెజార్టీతో పల్లా గెలుపు ఖాయమైంది' అని స్పష్టం చేశారు.

– జనగామ, అక్టోబర్ 16 (నమస్తే తెలంగాణ)



ప్రజలకు అభివాదం చేస్తున్న బీఆర్ఎస్ అధినేత కేసీఆర్

# జనగామ వంద శాతం అభివృద్ధి సాధిస్తది

## భవిష్యత్‌లో ఐటీ కారిడార్..పరిశ్రమలతో ప్రగతిబావుటా ఎగరేస్తది



పొన్నాల లక్ష్మయ్యను బీఆర్ఎస్‌లోకి సాదరంగా ఆహ్వానిస్తున్న సీఎం కేసీఆర్



ప్రజలకు అభివాదం చేస్తున్న జనగామ బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి



జనగామలో సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు తరలివచ్చిన అశేష జనం



### జననేత కేసీఆర్ ప్రసంగం వినేందుకు పోటెత్తిన ప్రజలు, అభిమానులు, పార్టీ శ్రేణులు

జనగామలో 'ప్రజా ఆశీర్వాద సభ' గ్రాండ్ సక్సెస్

# చినుకై..ఏరై వాగై.. వరదై

- మధ్య పేజీలో

'లక్ష'ంగా విజయవంతం

- ముఖ్యమంత్రి కేసీఆర్‌కు బోనాలు, బతుకమ్మలు, డప్పుచప్పుళ్లు, గిరిజన సంప్రదాయ నృత్యాలు, ఒగ్గుడోలు కళాకారుల ప్రదర్శనలతో ఘన స్వాగతం
- ఆకట్టుకున్న కళాకారుల ఆటపాటలు
- నలువైపులా కిక్కిరిసిన రహదారులు
- గులాబీమయమైన పట్టణం

చినుకులన్నీ కలిసి ఏరైనట్లు.. ఏరులన్నీ ఏకమై వాగైనట్లు.. వాగులన్నీ ఒక్కటై వరద ఉప్పొంగినట్లు జనగామలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అధ్యక్షతన సోమవారం నిర్వహించిన 'ప్రజా ఆశీర్వాద సభ'కు ప్రజలు, అభిమానులు, పార్టీ కార్యకర్తలు పోటెత్తారు. జననేత కేసీఆర్‌ను చూసేందుకు.. ఆయన ప్రసంగం వినేందుకు ఉత్సాహంగా.. స్వచ్ఛందంగా హాజరై మద్దతు పలికారు. నియోజకవర్గం నలుమూలలా ఏ దారి చూసినా గులాబీ శ్రేణులు కిక్కిరిసి కనిపించారు. జెండాలు, కండువాలు.. ఫ్లెక్సీలు, బ్యానర్లు ఇలా ఎటుచూసినా పట్టణమంతా గులాబీవనాన్ని తలపించగా, పెద్ద ఎత్తున బోనాలు, బతుకమ్మలతో మహిళలు, ప్రదర్శనలతో ఒగ్గుడోలు కళాకారులు, సంప్రదాయ వస్త్రధారణతో గిరిజన మహిళలు తరలివచ్చి కేసీఆర్‌కు ఘన స్వాగతం పలికారు. సభలో ఏపూరి సోమన్న, కళాకారులు ఆటపాటలతో ఆకట్టుకున్నారు.

– జనగామ రూరల్/జనగామ చౌరస్తా, అక్టోబర్ 16

## 'పొన్నాల'కు కేసీఆర్ సాదర స్వాగతం

- బీఆర్ఎస్‌లో చేరిన టీ-పీసీసీ మాజీ చీఫ్ పొన్నాల లక్ష్మయ్య
- స్వయంగా గులాబీ కండువా కప్పి పార్టీలో చేర్చుకున్న అధినేత
- ఇద్దరు బీజేపీ మున్సిపల్ కౌన్సిలర్లు సహా 16 మంది కాంగ్రెస్ ముఖ్యనేతలు బీఆర్ఎస్‌లో చేరిక
- ఎన్నికల వేళ జనగామలో గులాబీ జోష్

8

## 12కు 12 బీఆర్ఎస్ కైవసం

- మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

## తెలంగాణ ఐకాన్.. కేసీఆర్

- ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి

IV

## జనగామకు పెద్ద పాలేరుగా పనిచేస్తా..

- జనగామ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి